## బాలానగర్‌లో బెల్ట్‌షాప్‌లపై దాడి

### భారీగా బీర్ బాటిల్స్ స్వాధీనం

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** గూడెం మెట్ ఎక్స్ రోడ్స్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాప్‌పై బాలానగర్ పోలీసులు గురువారం దాడి చేశారు. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు గూడెం మెట్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న బెల్ట్ షాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయగా, అక్కడ ఏ.గీత (45, గౌడ్) అనే మహిళ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించారు. సోదాలో 156 బీర్ బాటిళ్లు (సుమారు 101.4 లీటర్లు) పట్టుబడ్డాయి. వీటి విలువ సుమారు రూ.27,840గా అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు బాలానగర్ పోలీసులు తెలిపారు.

## పాదయాత్రకు బయలుదేరిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంయుక్తంగా చేపట్టిన పాదయాత్రలో పాల్గొనడానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ గురువారం పరిగి నియోజకవర్గానికి బయలుదేరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొననున్నారు. పార్టీ బలోపేతం, ప్రజల సమస్యలపై అవగాహన కల్పించడం ఈ పాదయాత్ర లక్ష్యంగా పార్టీ నేతలు తెలిపారు.

## సిగాచి పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్

**హైదారాబాద్: నవభూమి ప్రతినిధి, జూలై 31:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని ఫిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని పిటిషనర్ కోరారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందని ఆయన తెలిపారు. అయితే, వాస్తవానికి 163 మంది కార్మికులు ఉన్నారని సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు ధృవీకరిస్తున్నాయని వెల్లడించారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు. ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కోర్టుకు కె.బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని పిల్‌లో పేర్కొన్నారు. కాగా, సిగాచి పరిశ్రమ ఘటన తెలంగాణ రాష్ట్రం వారికే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మి కుల కుటుంబాలకు కన్నీటి కథలను మిగిల్చింది.




## ఘనంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్

# హిమాయత్ నగర్ 17వ వార్షికోత్సవం

- మధు ప్రవీణ్ కుమార్ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ
- సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్
- యువ సభ్యుల ద్వారా చేపట్టనున్న మరిన్ని వినూత్న కార్యక్రమాలు







**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 3 :** రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ 17వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లోని హొటల్ అమృత క్యాసెల్‌లో గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతలు చేపట్టింది. మధు ప్రవీణ్ కుమార్ క్లబ్ అధ్యక్షుడిగా, రాహుల్ చౌహాన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీతో పాటు ఏడుగురు కొత్త సభ్యులు క్లబ్‌లో చేరారు.

**సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్**

వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, క్లబ్ నూతన అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్, ఆయన బృందం ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాదు, అది సేవా మూర్తుల సమాహారం అన్నారు. కొత్త కమిటీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నమ్మకం ఉందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...సమాజ మార్పులో ప్రతి సభ్యుడి పాత్ర కీలకం అన్నారు. యువ సభ్యుల ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టాలి అని పిలుపునిచ్చారు.

క్లబ్ డైరెక్టర్ శ్యామ్ గత 17 సంవత్సరాలుగా సంఘానికి అందిస్తున్న అంకితభావ సేవలను సభ సభ్యులు ఈ సందర్భంగా ప్రశంసించారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని డైరెక్టర్లు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు టి. ఆనంద్, రాకేష్ అల్లాపూర్, మెహర్, మనీష్, డా. స్రవంతి, విక్రమ్, సుధ, సుభశ్రీ, అనిల్ మాలో, మూర్తి తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుంది.

# మా ప్రతి అడుగు ప్రజల కోసమే

- యూఎస్ కాన్సులేట్ సందర్శకులకు తప్పనున్న తిప్పలు
- రూ.1.5 కోట్లతో 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'
- లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 31:** మా ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ.1.5 కోట్లతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్(టీజీఐఐసీ) అత్యాధునిక వసతులతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్‌కు ప్రతిరోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. వేచి చూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడికొచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికొచ్చింది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఎక్కడెక్కడ ఏం అవసరమో గుర్తించి... అందుకు అనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయింటింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొచ్చాం. కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు మా ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఇది నిదర్శనం' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'తెలంగాణ %-% అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి. మన ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకు జరుగుతున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు హైదరాబాద్ నిలయంగా ఉంది. ఈ ఏడాది ఒక్క జనవరిలోనే అమెరికా కంపెనీలు మన రాష్ట్రంలో రూ.31,500 కోట్ల పెట్టుబడులను పెట్టాయి. ఫలితంగా 30వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి' అని చెప్పారు. ఈ కొత్త వెయిటింగ్ ఏరియా ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.

## మరికొన్ని గంటల్లో.. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు

**హైదారాబాద్: నవభూమి ప్రతినిధి, జూలై 31:** ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై రిజర్వు చేసి ఉంచిన తీర్పును సుప్రీంకోర్టు గురువారం వెలువరించనుంది. జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇవ్వనుంది. పార్టీలు మారిన ఎమ్మెల్యేల విషయంలో అసెంబ్లీ స్పీకర్‌కి కోర్టులు సూచనలు చేసే అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. అందుకు సంబంధించిన తీర్పును ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం రిజర్వు చేసింది. ఆ రిజర్వు చేసిన తీర్పును రేపు.. అంటే గురువారం సుప్రీం ధర్మాసనం వెలువరించనుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌తోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు కెపి వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పది మంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు స్పీకర్‌ను కోరినా.. స్పందన లేదు. ఈ నేపథ్యంలో వారిపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ తరహా అంశంలో స్పీకర్‌కు పలు సూచనలు చేసే అంశంపై ఇప్పటికే కోర్టులో పలు వాదనలు జరిగాయి.

# జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ కసరత్తు పూర్తి

## గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు కార్పొరేషన్ చైర్మన్‌ల జాబితా సిద్ధం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించిన గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు, అలాగే పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల భర్తీకి సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పూర్తి చేసింది. ఈ మేరకు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ప్రత్యేక జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితాను ఆయన ఈరోజు గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఎఐసిసి పరిశీలకురాలు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలపరిచే దిశగా, స్థాయిలో బృందాలను బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో సమష్టిగా పోరాడేలా ఈ నియామకాలు ఉపయోగపడతాయని నేతలు పేర్కొన్నారు.

# ప్రజల వద్దకు కాంగ్రెస్ పాదయాత్ర

## పాద యాత్రలో పాల్గొన్న బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు, అభివృద్ధి దిశగా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలవద్దకు కాంగ్రెస్ పాదయాత్ర పరిగిలో ప్రారంభమైంది. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఈ పాదయాత్రకు నాంది పలికారు. మొత్తం 12 కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ పాదయాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్రలో నేతలు ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల ఆకాంక్షల సాధనకు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.

# గుండాల గుండె చప్పుడు పూనెం లింగన్నకు ఘన నివాళి

**గుండాల జులై 31 నవభూమి:** గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో గురువారం కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా లింగన్న ఫోటోకు పూలమాల ఏసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా మండల నాయకులు ఎట్టి రాంబాబు అధ్యక్షతన వహించగా, గుండాల మండల కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న ఇవాల్టికి మరణించి 5 సంవత్సరాలు నిండి 6వ సంవత్సరములో అడుగుపెట్టడం జరిగిందని అన్నారు. అందుకు గాను లింగన్న ఈ ప్రాంతా ప్రజలకు, ప్రాంతానికి వెలుగు చూపాడని అన్నారు.

# రాజీవ్‌గాంధీనగర్‌లో భారీ కార్డన్ సెర్చ్

- 3 గంటలపాటు ముమ్మర తనిఖీలు
- 215 మంది సిబ్బంది పాల్గొనడంతో హైఅలర్ట్ వాతావరణం
- నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణే లక్ష్యం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** రాజీవ్ గాంధీనగర్ వీధులు గురువారం సాయంత్రం పోలీసు కదలికలతో కథం తొక్కాయి. అనుమానాస్పదుల గుర్తింపు, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణ లక్ష్యంగా నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ తనిఖీలు రాత్రి 8.30 గంటల వరకు కొనసాగాయి. పూర్తి వ్యూహంతో ముమ్మరంగా సాగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 215 మంది సిబ్బంది పాల్గొన్నారు. వీరిలో డీసీపీ సురేష్ కుమార్, కూకట్ పల్లి ఏసిపి రవికిరణ్ రెడ్డి, బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, అల్లపూర్ సిఐ వెంకట రెడ్డి, ఇతర ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఉన్నారు. మొత్తం 32 సెర్చ్ బృందాలు, 8 కార్డన్ బృందాలు, 3 కటాఫ్ పార్టీలు, 3 ఫుట్ పెట్రోలింగ్ పార్టీలు, ఒక హోల్డింగ్ పాయింట్ ఏర్పాటు చేసి ఆపరేషన్‌ను సమన్వయం చేశారు. తనిఖీల్లో 943 కుటుంబాలు, 2407 మందిని పరిశీలించారు. వీరిలో ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన వారు 651 మంది, బీహార్ 324 మంది, రాజస్థాన్ 121 మంది, మధ్యప్రదేశ్ 52 మంది, మహారాష్ట్ర 38 మంది కాగా, ఇతర రాష్ట్రాల వారు 1221 మంది ఉన్నారు. వాహనాల తనిఖీల్లో 200 వాహనాలను పరిశీలించి, 82 ట్రాఫిక్ చలాన్లు జారీ చేశారు. రూ.44,000 అపరాధ రుసుము వసూలు చేయగా, 7 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం నేరప్రవృత్తి గల వ్యక్తులను గుర్తించి, వారి కదలికలపై పర్యవేక్షణ, శాంతిభద్రతల బలోపేతమని అల్లాపూర్ ఎస్‌హెచ్‌ఓ వెంకట రెడ్డి తెలిపారు. తనిఖీ చేసిన వారందరి వివరాలు సేకరించి రికార్డు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# కేపీహెచ్‌బీలో చైన్ స్నాచింగ్

- వృద్ధురాలి మెడలోంచి 50 గ్రాముల పుస్తెల తాడు అపహరణ
- కారు ద్వారా వెంబడించి గొలుసు దొంగతనం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 31:** కేపీహెచ్‌బీలోని భువన్ విజయ గ్రౌండ్ సమీపంలో దారుణం జరిగింది. ఇంటి పక్కనే ఉన్న పాలు కొట్టుకు వెళ్తున్న వృద్ధురాలి మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తులు 50 గ్రాముల బంగారు పుస్తెల తాడును అపహరించారు. ఈ ఘటన గురువారం ఉదయం 6:20 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చింతా శ్యామల (70) తన భర్త చి. రాజమౌళితో కలిసి గత పదేళ్లుగా కేపీహెచ్‌బీలోని భువన్ విజయ గ్రౌండ్, ఫేజ్ 3 వద్ద నివాసం ఉంటున్నారు. రోజు మాదిరిగానే ఈరోజు ఉదయం 6:20 గంటలకు తమ ఇంటి సమీపంలోని బాలాజీ మిల్క్ షాప్‌కు పాలు కొనుగోలు చేయడానికి నడుచుకుంటూ వెళ్తున్నారు.ఆమె నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి ఒక నీలం రంగు కారు ఆమెను సమీపించింది. కారులో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారు. వారిలో ఒకరు ఒక కాగితాన్ని బయటికి తీసి, హిందీలో ఒక చిరునామా అడిగాడు. శ్యామల తనకు హిందీ తెలియదని చెప్పి ముందుకు నడిచింది. అయితే, కారులో ఉన్నవారు ఆమెను వెంబడించి, ఆమె పక్కనే కారును ఆపారు. కారులోంచి దిగిన ఒక వ్యక్తి మళ్ళీ అదే కాగితాన్ని చూపించి, చిరునామా అడుగుతున్నట్లు నటించి, ఆమెను ఒక్కసారిగా కిందకు తోసేశాడు. అదే సమయంలో ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును లాక్కున్నాడు. వెంటనే అప్రమత్తమైన శ్యామల, పుస్తెల తాడు ముందు భాగాన్ని (పూసలు) గట్టిగా పట్టుకుంది. దాంతో పుస్తెల తాడు రెండు ముక్కలైంది. బంగారు గొలుసు భాగాన్ని దుండగుడు లాక్కోగా, పూసల భాగం ఆమె చేతిలోనే ఉండిపోయింది. దుండగుడు వెంటనే కారు ఎక్కి పారిపోయాడు. అపహరించబడిన బంగారు గొలుసు సుమారు 50 గ్రాముల బరువు ఉంటుందని బాధితురాలు తెలిపారు. ఈ ఘటనపై శ్రీమతి చింతా శ్యామల కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ (ఐఓ) శ్రీ కె. రవి కుమార్ కేసును పర్యవేక్షిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# అల్వాల్ సర్కిల్ కార్యాలయ సూపర్డెంట్ స్వామి ఉద్యోగ విరమణ

- మున్సిపల్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 31:** 40 సంవత్సరాల ఉద్యోగ ప్రయాణంలో పదవి విరమణ పొందిన అల్వాల్ సూపర్డెంట్ బెండల స్వామి మున్సిపల్ మరియు జిహెచ్ఎంసి వివిధ హోదాలలో బాధ్యతాయుతంగా పనిచేసి అందరి మన్నలను పొందారు. ప్రజల హృదయాలలో ఎల్లప్పుడూ చిరస్థాయిగా ఉండే విధంగా పదవి విరమణ పొందారు. కార్యక్రమంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆయనను భారీ గజమాలతో సాల్వలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏఎంసి నారాయణ రావు డిఈలు రఘు ప్రశాంతి ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఎస్ ప్రభాకర్ పిఓ మధుమోహన్ ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్ ఆర్టికల్చర్ అధికారి ప్రవీణ జేఏసీ సురేందర్ రెడ్డి అధికారులు మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు



## కేంద్ర ఓబీసీ జాబితాలో 40 కులాలను చేర్చాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 31:** రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కేంద్ర ఓబీసీ జాబితాను 2016 సం?లో ప్రకటించడం జరిగింది. అయితే అప్పటికే రాష్ట్ర బీసీ జాబితాలో 112 కులాలుండగా, కేంద్రం మాత్రం 90 కులాలతో మాత్రమే జాబితా ప్రకటించడం జరిగింది. తదనంతర కాలంలో తెలంగాణ రాష్ట్ర జాబితాలో అనాధలను మరియు మరో 17 కులాలను రాష్ట్ర ప్రభుత్వం చేర్చింది. దీంతో రాష్ట్రంలోని బీసీ జాబితాలో మొత్తం కులాల సంఖ్య 130కి చేరగా, కేంద్ర జాబితాలో చేర్చవలసిన కులాల సంఖ్య 40కి చేరింది. కేంద్ర జాబితాలో లేనటువంటి కులాలను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం 2016 నుండి వివిధ దఫాలుగా కేంద్రాన్ని కోరుతూ వస్తుంది. 2016 నుంచి 2020 వరకు అప్పటి బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ లేఖలు రాయటం జరిగింది. 2021 డిసెంబర్ నెలలో మొత్తం 40 కులాలను కేంద్ర జాబితాలో చేర్చే విషయంలో జాతీయ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో విచారణ కూడా జరిగింది.

తదనంతరం 2023 సెప్టెంబర్ 5న జాతీయ బీసీ కమిషన్ అధ్యక్షుడు హంసరాజ్ గంగారామ్ ఆహీర్ ఆధ్వర్యంలో మరో మారు న్యూఢిల్లీలో విచారణ చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ఈ 40 కులాలను కేంద్ర జాబితాలో చేర్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. ఈ 40 కులాలకు చెందినవారు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో మరియు ఉద్యోగరంగంలో తమ అవకాశాలను కోల్పోతున్నారు. కావున సదరు 40 కులాలను వెంటనే కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చవలసిందిగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఛైర్మన్ జి.నిరంజన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు ఆయన కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రి శ్రీ వీరేంద్ర కుమార్ కి ఒక లేఖ రాశారు.

## అల్వాల్ సర్కిల్ పరిధిలో వర్షం కాలం స్పెషల్ డ్రైవ్






**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 31:** అల్వాల్ మున్సిపల్ పరిధిలో వర్షాకాలంలో వరద నీటి వల్ల డ్రైనేజీలు ఇసుక మట్టితో కూడుకపోవటంతో ప్రత్యేక టీం ద్వారా వాటన్నింటినీ ప్రత్యేక విభాగం ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. వెంకటాపురం డివిజన్లోని వెంకటాపురం క్రాసింగ్ నుండి వెస్ట్ వెంకటాపురం వరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్ వాళ్ల సిబ్బంది పాల్గొన్నారు

## చేపలు వేటకు వెళ్లి కట్టలేరులో ముగ్గురు వ్యక్తులు గల్లంతు

**ఎర్రుపాలెం, నవభూమి, జులై 31 :** మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపలవేటకు కట్లేరుకి వెళ్లి గల్లంతు అయినా సంఘటన గురువారం జరిగిందని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు. తాసిల్దార్ తెలిపిన వివరాలు బంజార గ్రామానికి చెందిన మీనవోలు సమీపంలోని కట్టలేరువద్దకు చేపల వేటకు మధ్యాహ్నం మూడుగంటల సమయంలో వెళ్లారని తెలిపారు

# జాతీయ స్థాయి టి స్కాన్ యూత్ ఓపెన్ రెగట్టా పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థులకు పతకాలు

- జె. శిరీష వెండి పతకం, వి. హనుమంతు కాంస్య పతకం, నాలుగో స్థానంలో ఎం. అక్షర
- 2026 ఆసియన్ గేమ్స్, 2028 ఒలింపిక్స్ లక్ష్యం
- అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్ , ఎంజెపి కార్యదర్శి సైదులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 31:** జాతీయ స్థాయిలో జరిగిన టి స్కాన్ యూత్ ఓపెన్ రెగట్టా పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారు. యాచ్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ ఓపెన్ రెగట్టా ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ విభాగంలో చాంద్రాయణ గుట్ట గర్ల్స్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న జె. శిరీష వెండి పతకం సాధించగా, మునుగోడు బాయ్స్ స్కూల్ లో ఐదో తరగతి చదువుతున్న వి. హనుమంతు కాంస్య పతకం సాధించాడు. కల్వకుర్తి గర్ల్స్ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న ఎం. అక్షర జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయి పోటీలో పతకాలు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, సంయుక్త కార్యదర్శి తిరుపతి అభినందించారు. బీసీ గురుకుల విద్యార్థులకు చదువుతో పాటు వారిలో నైపుణ్యాలను, ఆసక్తిని గమనించి అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు యాచ్ క్లబ్ ఆద్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నామని కార్యదర్శి సైదులు తెలిపారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు వారు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు మూడు దఫాలుగా శిక్షణ ఇచ్చామన్నారు. జూలై 1వ తేదీ నుంచి జూలై 20వ తేదీ వరకు మూడో విడత శిక్షణ ఇచ్చామని వారిలో జాతీయ స్థాయిలో ముగ్గురు విద్యార్థులు పతకాలు సాధించడం ఆనందంగా ఉందని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని అందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి** కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ లో గురువారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రామచంద్ర రెడ్డి, తిరుమల్ రెడ్డి, వీణా, దేవి గీత తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య %జజూ% అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గంప కృష్ణ,బి.వి. నరసింహారెడ్డి, ఎస్ ఏ రహీం, తాళ్ల వెంకటేష్ గౌడ్, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి, చల్ల వెంకటేశ్, శేఖర్ నాయక్, బాలాజీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులుకు ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు,ఐపీఎస్



**ఉప్పల్ -నవభూమి:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పోలీసు అధికారులకు పదవీ విరమణ పొందిన టివి హనుమంత రావు,అడిషనల్ డీసీపీ,స్పెషల్ బ్రాంచ్,ఎం సుగుణ,చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్,అకౌంట్స్,మహమ్మద్ షర్ఫుద్దీన్,సబ్ ఇన్స్పెక్టర్,సీసీఎస్ ఎల్ బి నగర్ డి రామకృష్ణ,సబ్ ఇన్స్పెక్టర్,కంట్రోల్ రూమ్ మహమ్మద్ ఫైజుద్దీన్,సబ్ ఇన్స్పెక్టర్ సీఐ సెల్,వి,సాగర్ రావు,సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, మహమ్మద్ షంషీర్ ఖాన్, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ భువనగిరి లకు సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ పోలీస్ కార్యాలయం లో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని,ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు,సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా,డిసిపి ఎస్బి జి నరసింహ రెడ్డి,అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి,సిఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి,టేకుల రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# మహంకాళి,ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు



**ఉప్పల్ -నవభూమి:** మహంకాళి అమ్మ వారి బోనాల పండుగను పురస్కరించుకొని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి, ఈదమ్మ ఆలయాల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ఉప్పల్ ప్రజలపై ఉండేవిధంగా అమ్మవారి ఎల్లప్పుడూ ఉప్పల్ ప్రజలను కాపాడాలని కొనియాడారు,అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ గారినీ శాలువాతో సత్కరించి, అర్చకులు వారిని ఆశీర్వదిస్తూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని ఆశీర్వదించడం జరిగింది,కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్,బంటి గౌడ్,బాలు పాల్గొన్నారు

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కుఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి




**ఉప్పల్ -నవభూమి:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారంలోని పటేల్ గుంటచెరువు,హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు మరియు కాప్రా చెరువు మరియు రామాంతపూర్ పెద్ద చెరువు,చిన్న చెరువుల్లో పూడిక తీత మరియు సుందరీకరణ గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా వచ్చి చెరువులను సందర్శిస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు,మహేష్ గౌడ్, నవీన్ గౌడ్,కాలేరు నవీన్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలి



**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** మోడీ బిల్డర్స్ ఏ బి సి బ్లాలో నిర్వహిస్తున్నటువంటి కమిటీ ఎలక్షన్లు సజావుగా సాగేలాగున చూడాలనీ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి నీ కోరడం జరిగింది.కలిసిన వారిలో పద్మ, శిరీష ,శ్రీవల్లి, దుర్గ, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు

# కంటోన్మెంట్లో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం

■ కంటోన్మెంట్ బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుగా నర్మద





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 31:** కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుగా నర్మద చెప్పారు. సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్ 4 లో గల కృష్ణపురి కాలనీ లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు 17 లక్షలతో భూగర్భ డ్రైనేజీ (%ఖ+�ణ% )నిర్మాణ పనులను ప్రారంభించారు. కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ . ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించిన నర్మద కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ వాసులు అలాగే కాలనీలో నెలకొన్న సమస్యలను కూడా నర్మద దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ కాలనీ వాసులు తెల్పిన సమస్యలో తాగు నీటి పైప్ లైన్ సమస్య ముఖ్యమైనది అని, దీని వెంటనే బోర్డ్ సమావేశం లో చర్చించి పరిష్కరిస్తాం అని వారు తెలుపడం జరిగింది .అలాగే రాబోయే రోజుల్లో మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ ను మరింత అభివృద్ధి చేసుకొనే ప్రయత్నం చేస్తున్నాం అని వారు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు సచిన్ ,బిజెపి సీనియర్ నాయకులు విజయానంద్,టోపీ శంకర్, రాజ్ మల్లేష్ గార్లు మరియు కాలనీకి సంబంధించి కాలనీ ప్రెసిడెంట్ సతీష్,రాజేందర్, భూషణ్, రేఖ భూషణ్,మంజులత, కల్రేష్ఠ,రమణా, నరేందర్,పద్మజ గార్లు మరియు తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది

# జనహిత పాదయాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు








**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పరిగి నియోజకవర్గంలో ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజ్ టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ సంస్థాగత నిర్మాణాలలో భాగంగా మొదటి విడుత జనహిత పాదయాత్ర పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభించిన సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షులు,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,శ్రీ రంజిత్ రెడ్డి, బొంతు రామ్మోహన్, జగదీశ్వర్ గౌడ్ గార్లతో పాటు టీపీసీసీ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనడం జరిగింది..అనంతరం జనహిత పాదయాత్ర సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ఈ జనహిత పాదయాత్ర ద్వారా పార్టీ నాయకులలో, కార్యకర్తలలో పార్టీ బలోపేతానికి ఎంతో ఉత్సాహం నింపింది అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రతి గ్రామం నుండి పట్టణం వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు మోనోధైర్యాన్ని నింపుతూ. ప్రభుత్వ సంక్షేమా పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందుకెళ్తున్నారని కొనియాడారు..లిఎఎ జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేత్రుత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు నేడు జనహిత పాదయాత్రప్రారంభోత్సవకార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్రెడ్డిఅధ్యక్షతనకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , మైనారిటీ నాయకులు మరియు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

# సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ.. కీలక అంశాలపై చర్చ

**హైదరాబాద్: - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, , పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

### సినీ నిర్మాత,ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దిల్ రాజు చేతుల మీదుగా చెక్కు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** బొల్లి ఆశాజ్యోతి,మణికుమార్ భాస్కర మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బీఆర్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 40 వేల రూపాయల చెక్కు నీ నాచారం లో సినీ నిర్మాత దిల్ రాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మ,ఈదమ్మ ఆలయాలలో రజితా పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ లోని మహంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. బోనాలను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహంకల్లమ్మ,ఇదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# పర్యావరణ పరిరక్షణకు నానో యూరియా వాడాలి

**ఎర్రుపాలెం,నవభూమి,జులై 31:** రైతులు నానో యూరియా వాడకం వలన పర్యా వరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని మధిర సహాయవ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర తెలిపారు. మండల కేంద్రమైనఎర్రుపాలెంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించిఆయనమాట్లాడుతూ నానో యూరియావాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువమోతాదులో అందుతా యని,ప్రస్తుతం వాడే యూరియా కంటే నానో యూరియా ఖర్చు బాగా తక్కువగా ఉంటుందని తెలిపారు. నానో యూరియా ను ఎంపిక చేసుకున్న కలుపు మందులలో కలిపి పిచికారి చేసుకోవచ్చని రైతులకు సూచించారు.

# 6న గద్దర్ ద్వితీయ వర్ధంతిని విజయవంతం చేయండి

## ■ ప్రజా సంఘాల పిలుపు









**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, జులై 31:** ప్రజాయుద్ధనౌక కవి రచయిత సామాజికవేత్త గద్దర్ ద్వితీయ వర్ధంతిని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. ఆగస్టు 6 న హైదరాబాద్ రవీంద్రభారతిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ రిలీజ్ చేశారు. గద్దర్ ప్రజల సామాజిక హక్కుల కోసం , ఆర్థిక సాంఘిక అసమానతలు పోవాలని రాజ్యాంగంలోని ఫలాలు ప్రతి వ్యక్తికి అందాలని చివరి వరకు గద్దర్ పోరాడారు . రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్ కు హామీ ఇచ్చిన మేరకు నెక్లెస్ రోడ్ లో స్థలం కేటాయించాలని, గద్దర్ అవార్డుల పంపిణీ సందర్భంగా హామీ ఇచ్చిన మూడు కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని వక్తలు కోరారు . దేశంలో వర్ధమాన రాజకీయ పరిస్థితుల్లో ప్రజల ప్రజాస్వామిక హక్కులు రోజు రోజుకు హరించి వేస్తున్నారని రాజ్యాంగం మారుస్తామని ప్రకటనలు చేస్తున్నారని దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత పౌరసమాజ మీద ఉందని వారు అభిప్రాయపడ్డారు . ఆగస్టు 6 న జరిగే రెండవ వర్ధంతి సందర్భంగా గద్దర్ పైన మూడు పుస్తకాలను ఆవిష్కరిస్తున్నామని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీ వి సూర్యకిరణ్ తెలిపారు. గద్దర్ రాసిన మా పల్లె, ప్రతి పాటకు కథ ఉంది తోపాటు గద్దర్ మరణ అనంతరం వివిధ సంఘాలు కవులు, జర్నలిస్టులు ప్రజాస్వామ్యవాదులు గద్దర్ పై రాసిన పాటలను, వ్యాసాలను పుస్తక రూపంలో తీసుకొస్తున్నామని చెప్పారు.

కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షత వహిస్తారని సమావేశంలో ప్రజా కళాకారులు, మేధావులు, సంఘసంస్కర్తలు పాల్గొని గద్దర్ పై తమకున్న అభిప్రాయాలను చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గ సభ్యులు , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , సిపిఐ సిపిఎం , ఇతర పార్టీల నాయకులు సమావేశంలో పాల్గొంటారని వివరించారు.




సమావేశంలో గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి కిరణ్ తో పాటు ఫౌండేషన్ సభ్యులు సామ మల్లారెడ్డి, శాసనమండలి సభ్యులు దాసోజు శ్రవణ్, సీనియర్ జర్నలిస్ట్ మాజీ శాసనసభ్యులు క్రాంతి కిరణ్ , ఐఏఎస్ అధికారుల సంఘం కన్వీనర్ సిద్ధోజు , సీఎల్ యాదగిరి , జాతీయ మాల మహానాడు తెలంగాణ అధ్యక్షులు కరణం కిషన్, జాతీయ అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ , అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ నాయకులు, మాతా రమాబాయి అసోసియేషన్ అధ్యక్షులు గుడిమల్ల వినోద్ కుమార్ , సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు , ఉస్మానియా జేఏసీ నాయకులు మందాల భాస్కర్, కోట శ్రీనివాస్ , బేరా బాలకృషన్, ఇతర సంఘాల నాయకులు పాల్గొని గద్దర్ ద్వితీయ వర్ధంతిని విజయవంతం చేయాలని కోరారు.

**గద్దర్ ప్రజల మనిషి**

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రజల మనిషిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొనియాడారు . సోమవారం గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్య కిరణ్ ఆధ్వర్యంలోని బృందం గద్దర్ రెండవ వర్ధంతి సభకు హాజరు కావాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమిషన్ కార్యాలయంలో గోడ పత్రిక విడుదల చేశారు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రజాయుద్ధం ఒక గద్దర్ అణగారిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరా డా డని గద్దర్ అందరివాడే ఆయనను అభిమానించే ప్రతి ఒక్కరు ఆయన రెండో వర్ధంతి సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ,సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, సిఎల్ యాదగిరి , ఇతర సభ్యులు పాల్గొన్నారు

# చెట్లను నాటి వాటిని పరిరక్షిద్దాం

## ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్- జూలై 31:(నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డివిజన్ ఏ.పీ.హెచ్.బి కాలనీలోని జిహెచ్ఎంసీ పార్క్- 1 లో ఏ.పీ.హెచ్.బి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందించేందుకు ప్రతీ ఒక్కరూ చెట్లను నాటడమేకాదు,చవాటినపరిరక్షించాలన్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డీసీ నర్సింహా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘువీర్ రెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, సీఐ నరసింహ రాజు, ఏ.పీ.హెచ్.బి కాలనీ వాసులు ఎర్వ సాయికిరణ్ (బంటి), భాష, జగన్, రత్తయ్య, రమణయ్య, సుధాకర్ రావు, వెంకట్ రెడ్డి, ఓం ప్రకాష్, స్థానిక నాయకులు ఎర్వ శంకరయ్య, సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తారక రాణి, ఈశ్వరి, బాలు నేత, కొండ శ్రీను, గౌస్, అల్లావుద్దీన్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసులు -7200 లీటర్లు స్వాధీనం

- 1,23,320 హుక్కా పాత్రలు: పెండింగ్ చాలన్లు క్లియర్,- 2,రీ ఫిల్లింగ్ కేంద్రాలు,
- పోలీసుల కార్డన్ చర్చి




**మేడ్చల్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** ఈసాయంత్రం గంటల నుండి గంటల వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో, శామీర్పేట మండలం, మేడ్చల్ జిల్లా పరిధిలోని మల్లన్నకాలనీలోకార్డన్%ద%సెర్చ్నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మెడ్చల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణలో చేపట్టబడింది.ఈ కార్యక్రమంలో మొత్తం 285 మంది పోలీసులు పాల్గొన్నారు. వీరిలో ఆర్మ్‌డ్ ఫోర్స్, ఎస్ఓటి సిసిఎస్, హ
ట్రాఫిక్ విభాగాల సిబ్బంది ఉన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటైనవి: హెూల్డింగ్ పాయింట్ కార్డన్ పాయింట్లు వాహన తనిఖీ పాయింట్లు పికప్ పార్టీలు సెర్చ్ పార్టీలుతనిఖీలు వివరాలు:తనిఖీ చేసిన ఇళ్ల సంఖ్య: 620తనిఖీ చేసిన వ్యక్తుల సంఖ్య: 1884వ్యక్తుల సమాచారం సేకరించబడిందితనిఖీ చేసిన 1884 మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారుసంక్షిప్త వివరాలు :బీహార్ 330ఉత్తరప్రదేశ్ 282హమహారాష్ట్ర %-% 260కర్ణాటక %-% 180ఝార?ండ్ %- 150 ఒరిస్సా %-% 175ఇతర రాష్ట్రాలు %-% 107స్థానికులు %- 400 మొత్తం %-% 1884సీజ్ చేసిన వస్తువులు:ద్విచక్ర వాహనాలు %-% 35మూడుచక్రాల వాహనాలు %- 01 నాలుగు చక్రాల వాహనాలు %- 01 %గంజాయి









వాడిన 2 మందిని అదుపులోకి తీసుకున్నారు 2 నకిలీ మద్య కేసులు %-% మొత్తం 74.200 లీటర్లు.పెండింగ్ చలానాలు క్లియర్ %-% 244 చలానాలు, మొత్తం రూ.1,02,320/-హుక్కా పాత్రలు %-% 02అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలు %-% 02 (63 సిలిండర్లు, 1 తూకపు యంత్రం, 1 రీఫిల్లర్గుట్కా ప్యాకెట్లు %-% 300.పాల్గొన్న సిబ్బంది వివరాలు: డిసిపిపిఎస్,ఎడిసిపిఎస్ఎసిపిఎస్, ఇన్స్పెక్టర్,ఎస్సైలు, 223,285, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ క్షేత్రాధికారి నాగరాజుకి ఘన వీడ్కోలు సన్మానం




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 31:** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ క్షేత్రాధికారిగా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేసిన ఆర్. నాగరాజు ) శాఖ తరపున ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ విచ్చేసి ఆర్. నాగరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా, హరికృష్ణ మాట్లాడుతూ... నాగరాజు భాషా, సంస్కృతుల పరిరక్షణ, ప్రోత్సాహానికి చేసిన కృషి, నిబద్ధత శాఖకు ఎంతో విలువైనవని, వారి సేవలు, మార్గదర్శకత్వం ద్వారా పలు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని అన్నారు. నాగరాజు అంకితభావం, అకుంఠిత దీక్షను కొనియాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో చూపిన చొరవ ఇతరులకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొంటూ నాగరాజు పదవీ విరమణ అనంతరం ఆరోగ్యకరమైన, ఆనందమయమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. రఘునందన్, డా. పి. విజయకుమార్, పి. నర్సింలు, సాంస్కృతిక శాఖ-రవీంద్ర భారతి సిబ్బంది హాజరై నాగరాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘట్కకేసర్ సిఐగా బాలస్వామి



**మేడ్చల్- జూలై 31:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ పోలీసుస్టేషన్ నూతన సిఐగా గా పదవీ బాధ్యతలుమే స్వీకరించిన సందర్భంగా ఈరోజు బాలస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమామిండ్ల ముత్యాల్ యాదవ్కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్ సగ్గు అనిత,మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,సేవాదళ్ అధ్యక్షులు రాజ రత్నం, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,బొక్క సత్తిరెడ్డి, కాలని అధ్యక్షులు కేశవ పట్నం ఆంజనేయులు, సెక్రటరీ శశి దరన్, నాగభూషణ%శీ% చారి, సత్య నారాయణ,గోరకంటిరవీందర్,అబ్బగోని నందగోపాల్ గౌడ్గోపాల్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ప్రధాన కార్యదర్శి ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ

# చింతల్‌లో పౌరహక్కుల దినోత్సవం

**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** నవభూమి ప్రతినిధి)పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చింతల్ డివిజన్ లో జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండీ ఖలీమ్ ఆర్బీఐఆధ్వర్యంలో గట్టు అశోక్ అధ్యక్షతన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి జీడిమెట్ల ఇన్స్పెక్టర్ సీఐ మల్లేష్ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏఈ స్వామి సోషల్ వెల్ఫేర్ మేడం ప్రమీల ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ సిడిఇడ్లయు భవాని , విజయ దళిత నాయకులు రామడుగు సిద్దయ్య సివి రత్నం మాచనపల్లి బుచ్చన్న మేకల ఎల్లయ్య సత్యనారాయణ జై భీమ్ మహాసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజన్న ,డేవిడ్ . భగత్ సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్మారెడ్డి వల్లభ శ్రీనివాస్ శ్రీకాంత్ శ్రీనాథ్ వెంకటేష్ మల్లేష్ చంద్రమౌళి పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరించండి

- మున్సిపల్ కమిషనర్‌ను కలిసి బిజెపి నాయకురాలు జెల్లీ శైలజ హరినాథ్ వినతి పత్రం

**మేడ్చల్- జూలై 31బీ:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోనిసమస్యలనుపరిష్కరించాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్, బిజెపి నేతలు కమిషనర్ కువినతిపత్రంఅందజేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మేడ్చల్మున్సిపాలిటీలోని అనేక కాలనీలలో ప్రజలు తీవ్రమైన మంచినీటికొరతనుఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చినప్పటికీ, నీటి సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిశుభ్రమైన తాగునీటిని అందించడం మున్సిపాలిటీ ప్రాథమిక బాధ్యత అయినప్పటికీ, ఈ విషయంలో నిరాశ ఎదురవుతోందని తెలిపారు. ఇదేవిధంగామున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో వీధి దీపాలు లేకపోవడం వల్ల చీకటి రాజ్యమేలుతోందని రాత్రి సమయాల్లో ప్రజలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారని ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇది దొంగతనాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అనేక కాలనీలలో చెత్త సేకరించే వాహనాలు సక్రమంగా



రాకపోవడం వల్ల వీధులు ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారంతో నిండిపోయి మురికి కూపాలుగా పేరుకుపోయిన చెత్త దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని తెలిపారు. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశంఉందని. పారిశుధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యం గా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటిపైనా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన, ఎలాంటి ఫలితం లేకుంటే పోయిందని, సమస్యల తీవ్రతను గుర్తించి, తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు,వివిధ మోర్చా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సెకండ్ హ్యాండ్ ఫోన్ కొంటున్నారా? జర జాగ్రత్త!

**హైదరాబాద్, - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** కొంచెం తక్కువ ధరకు వస్తుందని చాలామంది సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొంటుంటారు. అయితే, సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనేటప్పుడు ప్రజలు పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలను సూచిస్తూ తెలంగాణ పోలీసులు ఎక్స్ వేదికగా హెచ్చరిక జారీ చేశారు. తెలియని వారు ఎవరైనా తక్కువ ధరకే ఫోన్ అమ్ముతానంటే అనుమానించాల్సిందేనని, చోరీకి గురైన ఫోన్ మీకు అమ్మవచ్చని హెచ్చరించారు. ఓ చిన్న జాగ్రత్తతో సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేయవచ్చని, ఆ ఫోన్ ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ (ఐఎంఈఐ) నంబర్ తీసుకుని దానిని సంచార్ సాథీ.జీఓవి.ఇన్‌లోకి వెళ్లి స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించారు. సంచార్ సాథీ యాప్ లేదా వెబ్‌సైట్‌లోకి వెళ్లిన తర్వాత సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) ద్వారా మీరు కొనబోతున్న ఫోన్ ఐఎంఈఐ నంబర్ టైప్ చేసి వారు సూచించిన నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపిస్తే క్షణాల్లో ఆ ఫోన్ బ్లాక్ లిస్టులో ఉందా? లేదా? అనే విషయం తెలిసిపోతుందని పోలీసులు వివరించారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్స్ గురుకుల హాస్టళ్లలో హెల్త్ క్యాంపులో నిర్వహించాలి : యుఎస్ఎఫ్ఐ

### జిల్లా వైద్యాధికారి ప్రతి హాస్టల్‌ను పర్యవేక్షణ చేయాలి

### హాస్టల్లో విద్యార్థులకు వేడిగా ఆహారం అందించాలి

### కుత్బుల్లాపూర్ యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం చంద్రకాంత్



**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి )** వాతావరణంలో మార్పులు కారణంగా అలాగే మోస్తారు వర్షలు కురవడం హాస్టల్ విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఎం చంద్రకాంత్ పత్రిక ప్రకటన ద్వార తెలియజేసి మాట్లాడుతూ. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలు రెసిడెన్షియల్ హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. స్థానిక హాస్టల్ ప్రత్యేక అధికారి విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు సూచనలు చేయాలని ఉదయం టిఫిన్ రాత్రి భోజనం గాని వేడిగా పెట్టాలని ఆయనఅన్నారుఅందుబాటులో టాబ్లెట్లు ఉండాలని ఆహారం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని వర్కర్లకు తగిన సూచనలు చెప్పాలని అన్నారు అధికారులు హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆయన కోరారు, విష జ్వరాలు, స్కిన్ ఇన్ఫెక్షన్ వంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు జిల్లా వైద్య అధికారి ప్రతి మండలంలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ఆయన కోరారు

# రైతులు భూమి అమ్ముతేనే చెల్లుబాటు




**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** బౌరంపేట గ్రామం ఎఫ్ లేవట్ లో చింతకింది రామయ్య మాతృశ్రీ ఎడ్యుకేషన్ సోసైటికి 1982 లో 2 ఎకరాల 14గుంటల భుమిని జిపిఎ ఇచ్చారు. కొందరు రైతులు మరణించుట వలన జిపిఎ రద్దు అవడం మూలన ఐడిపిల్ పాండుకు ఎకరాభూమి 1990లో అమ్ముకున్నాడు ఇంకా 1ఎకర 14 గుంటల భూమి మిగిలి ఉంది. ఈ భూమిని 2021లో పొలీస్ లక్ష్మారెడ్డి మునుగాల నాగయ్య జిపిఎ నెంబరు ద్వారా పాట్ల నెంబర్లు వేసి వ్యాలీ డేషన్ చేసి అమ్మారు. ఈ దొంగ డాక్ మెంట్ ను చింతకింది రామయ్య వారసులు చాలేంజి చేసారు. దుబ్బ యాదయ్య 3ఎకరాల భూమిని బోయన్ పల్లి మల్లారెడ్డికి 1982లో అమ్మారు. మల్లారెడ్డి రాజులకు రిజిస్ట్రేషన్ చేసాడు. ఖాళీగా ఉన్న ఈ భూమిని కూడా లక్ష్మారెడ్డి మునుగాల నాగయ్య జిపిఎ నెంబరు ఫేక్ డాక్ మెంట్ సృష్టించి తద్వారా వ్యాల్యుయేషన్ చెయించి కొందరికి అమ్మారు. దిని ని దుబ్బ యాదయ్య వారసులు చాలేంజి చేసారు. రైతులు ఎన్ని సార్లు అమ్మిన అవి చెల్లు బాటు కానప్పుడు రైతులకే హక్కులు ఉంటాయి. అవి కబ్జా చేసినంత మాత్రన హక్కులు రావు. అవి రైతులైన అమ్మాలి లేదా కొన్నవారైన అమ్మాలి.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**టేకులపల్లి జూలై 31 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 36 గ్రామ పంచాయతీల్లో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ సాట్ డైరెక్టర్ నిర్మల, ఎస్టియం వేణు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అనూష, స్టేట్ రిసోర్స్ పర్సన్ లు రాజశేఖర్, సుశీల, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్, అదనపు కార్యక్రమాదికారి కాలంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, , గ్రామస్తులు మేటులు హాజరయ్యారు

# మల్లారెడ్డి యునివర్సిటీలో ఓరియంటేషన్ డేలో విద్యార్థులకు దిశా నిర్దేశం






**మేడ్చల్- జూలై 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ లోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన మల్లారెడ్డి ఎంఆర్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఒరియన్టేషన్ డే 2025 కార్యక్రమంలో పాల్గొని నూతనంగా యూనివర్సిటీ అడ్మిషన్స్ తీసుకున్న విద్యార్థినివిద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# పౌర హక్కుల దినోత్సవం




**మేడ్చల్- జూలై 31:(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ లో జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ తాసిల్దార్ గారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖలీమ్ (గిర్ధవర్) ఆధ్వర్యంలో గట్టు అశోక్ అధ్యక్షతన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి ,జీడిమెట్ల ఇన్స్పెక్టర్ (సీఐ) మల్లేష్ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏఈ స్వామి సోషల్ వెల్ఫేర్ మేడం ప్రమీల గారు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ భవాని , విజయ దళిత నాయకులు రామడుగు సిద్దయ్య సివి రత్నం గారు మాచనపల్లి బుచ్చన్న , మేకల ఎల్లయ్య సత్యనారాయణ జై భీమ్ మహాసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజన్న ,డేవిడ్ . భగత్ సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లక్ష్మారెడ్డి వల్లభ శ్రీనివాస్ శ్రీకాంత్ శ్రీనాథ్ వెంకటేష్ మల్లేష్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్- జూలై 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నికార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు



# స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ





**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యక అధికారి శ్రీ ఎ చంద్ర మోహన్ చేతుల మీదగా కొంపల్లి పురపాలక సిబ్బంది కి బట్టలు, సబ్బులు బూట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో కమిషనర్ శ్రీ ఎన్. కృష్ణారెడ్డి డివై ఇఇ తిరుపతి రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్ బి. జానీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవాచారి , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బౌరంపేట్ బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్ - జూలై 31:(నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటి పరిధి బౌరంపేట్ బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్నుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్‌కు చట్టభద్దత కల్పించాలి

**గుండాల జులై 31 నవభూమి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధత కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకుడు బొమ్మెర రాంబాబు డిమాండ్ చేశారు. బీసి కులాల రిజర్వేషన్ విషయం కేవలం వారి ఎన్నికల నినాదమె తప్ప కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు బీసి కులాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. రాజ్యాంగంలో బీ సి కులాల అభ్యున్నతి కోసమే డాక్టర్ అంబేద్కర్ 340 అధికరణ పొందు పరిస్తే రాజ్యాంగం అమలులోకి వచ్చి 90 సంవత్సరాలు కావస్తున్నా ఎందుకు ఈ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించరు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థపాకులు కాన్షిరాం 1992 సంవత్సర కాలంలో అప్పటి ప్రధాని వి పి సింగ్ హయం లో బీసి కుల గణన చెయ్యాలని పార్లమెంట్ సమావేశాల్లో వత్తిడి చేస్తే ఆనాడు బీసి కులాల జాబితా రిపోర్ట్ చెయ్యాలని అప్పటి ఉప ప్రధాని దేవీలాల్ ని కమిషన్ గనియమించిది.